సంక్రాంతికి కొత్త పైప్‌లైన్

• ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



అంబేడ్కర్ కూడలిలో పైప్‌లైన్ నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

తగరపువలస: సంక్రాంతి నాటికి కొండపేట పంప్‌హౌస్ నుంచి చిట్టివలస గణేష్ థియేటర్ వరకు 350 ఎంఎం పైప్‌లైన్ పూర్తి చేయనున్నట్టు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. రూ.1.27 కోట్ల జీవీఎంసీ నిధులతో పైప్‌లైన్ నిర్మాణానికి బుధవారం అంబేడ్కర్ కూడలిలో శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండపేట కాలనీలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. త్వరలో ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం కూడా చేపడతామన్నారు. విశాఖ రాజధాని అయితే భీమిలి ప్రాంతమే కీలకమని, ఈ ప్రాంత అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు. కొండపేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపడతామన్నారు. ఎన్నికలు రెండు నెలల్లో రాబోతున్నందున టీడీపీ నాయకులు, సినిమా యాక్టర్లు వచ్చి అలవికాని హామీలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తారన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభ్యున్నతికి మొదటి నుంచి పని చేస్తుంది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనన్నారు. వలంటీర్లు, సచివాలయ వ్యవస్థను తొలగించే దుష్ట ఆలోచనలు చంద్రబాబువి అన్నారు. గతంలో రుణమాఫీ పేరుతో మహిళలను చంద్రబాబు మోసగించారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అక్కరమాని పద్మ, జిల్లా వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు, భీమిలి ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, రంగారి సీతారామదొర, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మిన రామలక్ష్మణ, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రాము నాయుడు, సచివాలయాల కన్వీనర్ జగుపల్లి ప్రసాద్, నమ్మి లక్ష్మణ, చిల్ల భాస్కరరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొప్పల రమేష్, ఉప్పాడ నాగేశ్వరరావు, జీవీ రమణ, చిప్పాడ వెంకటేష్, జీరు సుజాత, పందిరి విజయ్, చిల్ల ప్రమీల, చింతగుంట శివ, చిల్ల సూర్యనారాయణరెడ్డి, వంశీ రెడ్డి, నీలాపు రామిరెడ్డి, తెడ్లాపు అప్పలరాజు, మునకాల ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

విరిసిన బ్రహ్మ కమలం



లక్ష్మీపురంలో విరిసిన బ్రహ్మకమలం

తగరపువలస : భీమిలి మండలం లక్ష్మీపురం పంచాయతీలో కరుభుక్త కిరణ్‌కుమార్ ఇంట్లో మంగళవారం రాత్రి బ్రహ్మకమలం వికసించింది. ఏడాది క్రితం విశాఖ నుంచి తీసుకొచ్చిన మొక్కకు మొదటి సారిగా బ్రహ్మకమలం పూయడంతో చుట్టుపక్కల గ్రామాల వారు పూజలు నిర్వహించారు. పక్క పంచాయితీలకు చెందిన వారు కూడా ఈ బ్రహ్మ కమలాన్ని దర్శించుకున్నారు.

క్లుప్తంగా

చండీహోమం పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న భవానీలు

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు కె.నగరపాలెం సమీప నర్సింహనగర్ వద్దకు ఈ నెల 18న సాయంత్రం విజయవాడ కనకదుర్గమ్మ రథ యాత్ర చేరుకోనుంది. ఈ క్రమంలో ఆ రోజు చండీహోమం, కుంకుమార్చన నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను మంగమారిపేట వారీజా ఆశ్రమం వద్ద పురోహితులు శ్రీకాంతాచార్యులు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దోని నాగరాజు, భవానీలు పాల్గొన్నారు.

క్రీడాకారిని దివ్యకు అభినందనలు



దివ్యను అభినందిస్తున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు లక్ష్మణరావు, తదితరులు

పద్మనాభం: న్యూఢిల్లీలో ఈ నెల 16 నుంచి జరగనున్న జాతీయ పాఠశాలల హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికైన రేవిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని కె.దివ్యను వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు బుధవారం అభినందించారు. అనంతరం ఆమె ప్రయాణానికి లక్ష్మణరావు రూ.5 వేలు, విద్యా కమిటీ కో - ఆప్షన్ సభ్యుడు మరగడ అప్పారావు రూ.2వేలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం విజినిగిరి శంకరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు సీహెచ్.రవి కుమార్, రెడ్డిపల్లి శంకరరావు, ఉపాధ్యాయులు కె.కృష్ణ, కె.శ్రీనివాసరావు, బి.రామునాయుడు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



గాయాలపాలైన యువకులు

కొమ్మాది: భీమిలి బీచ్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే... మంగమారిపేట తొట్లకొండ వద్ద వైజాగ్ నుంచి వస్తున్న ఓ కారును భీమిలి నుంచి వెళ్తున్న స్కూటీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీపై వెళ్తున్న దుర్గా ప్రసాద్, అరవింద్ తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రస్తుతం అపస్మారకస్థితిలో ఉన్నారని, కేజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నామని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులు విజయనగరం జిల్లాకు చెందిన వారని గుర్తించారు.

వినియోగదారులు హక్కులు వినియోగించుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రసాదరాజు

ఆనందపురం : వినియోగదారులు మోసపోతే పరిహారం పొందే హక్కు ఉందని, అందరూ వినియోగించుకోవాలని జిల్లా వినియోగదారుల కౌన్సిల్ సభ్యుడు పి.ప్రసాదరాజు సూచించారు. స్థానిక గాయత్రి డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు హక్కులతోపాటు బాధ్యతలు కూడా ఉన్నాయని చెప్పారు. వస్తువులు కొనేటప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, దీనివల్ల వస్తువులు నాణ్యంగా లేకపోయినా, కాలం చెల్లిపోయినా ఆ కంపెనీల నుంచి నష్ట పరిహారం కోరడానికి అవకాశం ఉంటుందన్నారు. న్యాయవాది మణికంఠ మాట్లాడుతూ వినియోగదారుడిని కంపెనీలు మోసం చేస్తే న్యాయ స్థానాలను ఆశ్రయించి పరిహారం పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బెల్లాన రామకృష్ణ, ప్రిన్సిపాల్ దుక్క అప్పలరాజు, అయినాడ దుర్గా ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ శ్రీకృష్ణుని ఆశీస్సులు



ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు

కొమ్మాది: ధర్మ సంస్థాపనకు భూమిపై శ్రీ కృష్ణుడు ఏదో ఒక రూపంలో ప్రజలను కాపాడుతారని, అందరికీ ఆ మహనీయుని ఆశీస్సులు లభిస్తాయని ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. స్థానిక అన్నంరాజునగర్‌లో గల శ్రీ అష్టలక్ష్మీ దేవాలయంలో శ్రీ అష్టలక్ష్మీ సహిత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి, శ్రీ మంగళ గౌరీ సహిత శ్రీ వైశాఖేశ్వరస్వామి ఆలయాల ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించనున్న భాగవతంలోని ముఖ్య ఘట్టాలపై ప్రవచనాలు బుధవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. పోతన రచించిన భాగవతం ఓ అద్భుతమన్నారు. శ్రీ కృష్ణ భగవానుడికి అత్యంత ఇష్టమైన మార్గశిర మాసంలో భాగవతంపై ప్రవచనాలు చేయడం, వినడం ఎంతో అదృష్టమన్నారు. ముందుగా ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శ్రీధర స్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అన్నంరాజు సత్యనారాయణ, రమాదేవి పాల్గొన్నారు.

పుష్కరఘాట్‌లకు పాడ్యమి శోభ

• దీప కాంతులతో వెలిగిపోయిన గోస్తనీతీరం



మహా కామేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న విశాఖ రేంజ్ ఫారెస్టు అధికారి రామ నరేష్



ఘాట్‌లో శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు

తగరపువలస: పోలిపాడ్యమి సందర్భంగా బుధవారం భీమిలి మండలంలోని గోస్తనీనది తీరాన పుష్కరఘాట్‌లు భక్తులతో కిక్కిరిసి పోయాయి. వేకువజామున 3.30 గంటల నుంచి భక్తులు భీమిలి మండలంలోని టి.నగరపాలెం, తాటితూరు, మూలకుద్దు, జీవీఎంసీ పరిధిలో బాలాజీనగర్, ఎల్లారమ్మ మెట్ట వద్ద నదిలో స్నానమాచరించి దీపాలు వదిలారు. ఉదయం 6.30 వరకు పుణ్యగడియలు ఉండడంతో భక్తుల తాకిడి వేలల్లో ఉంది. దీంతో ఘాట్‌లు దీపకాంతులతో వెలిగిపోయాయి. ఆయా గ్రామాల పరిధిలో పంచాయతీ పాలకవర్గాలు భక్తుల కోసం ఘాట్‌లు శుభ్రం చేసి టెంట్లు, దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బ్లీచింగ్‌తో నదీ పరిసరాలు శుభ్రం చేయించారు. విశాఖ, విజయనగరం, మధురవాడ, తదితర ప్రాంతాల నుంచి భక్తులు ఆటోలు, కార్లతో గోస్తనీనది తీరానికి వచ్చారు. తీరంలో పూజా కార్యక్రమాల నిర్వహణకు శివలింగాలు, వినాయకుడు, శివుని విగ్రహాలు ఏర్పాటు చేశారు. టి.నగరపాలెం, తాటితూరు, మూలకుద్దు పంచాయతీల్లో సర్పంచ్‌లు పాట్నూరు ఛాయాగౌతమి, శిరిగుడి సంతోషి, కొయ్య రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాట్నూరు చంద్రశేఖర్, పల్లా సన్యాసిరావు, రాజగిరి రామచంద్రరావు, కొల్లి కోటిరెడ్డి, శిరిగుడి ఈశ్వరరావు, తదితరులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

భీమునిపట్నం: భీమిలిలో బుధవారం పోలిపాడ్యమిని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుంచే గోస్తనీ నది వద్దకు చేరుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, అరటి దోనెల్లో దీపాలు వెలిగించి నదిలో వదిలారు. పెద్ద ఎత్తున దీపాలను నదిలో వదలడంతో ఈ ప్రాంతమంతా దేదీప్యమానంగా వెలిగిపోయింది.



టి.నగరపాలెం పుష్కరఘాట్ వద్ద గోస్తనీనదిలో దీపాలు వదులుతున్న మహిళలు

మహా కామేశ్వరునికి విశేష పూజలు

మధురవాడ: కార్తీక మాసం ముగింపు పోలి పాడ్యమిని పురస్కరించుకుని బుధవారం భక్తులు దీపాలు వెలిగించారు. ఐటీ సెజ్ జంక్షన్ మానం ఆంజనేయులు కాలనీలోని శ్రీ లలితా త్రిపుర సుందరీ సమేత మహా కామేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ అధ్యక్షుడు బొడ్డేపల్లి సురేష్, విశాఖ రేంజ్ ఫారెస్టు అధికారి బిర్లంగి రామ నరేష్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హోమం నిర్వహించారు. మధ్యాహ్నం 4 వేల మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. పాండ్రంగి అప్పారావు, కేవీ రావు, సింహాచలం, విజయ్‌కుమార్, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

- మధురవాడ జంక్షన్ వద్ద గల శ్రీ సిద్ధేశ్వర స్వామి పీఠంలో అన్నప్రసాదం పంపిణీ చేశారు. మధురవాడ వుడా కాలనీలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

సీఎం జగన్‌తోనే ప్రజలకు ఉజ్వల భవిత



7వ వార్డు స్వతంత్రనగర్‌లో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



పీఎం పాలెంలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు

• ఉత్సాహంగా 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాలు

మధురవాడ : ప్రజలు, ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్ల భవిష్యత్ బాగుండాలంటే మళ్లీ సీఎం జగన్‌మోహన్ రెడ్డినే మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని, ఆ దిశగా అందరూ పనిచేయాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం బుధవారం జీవీఎంసీ 5, 7వ వార్డుల పరిధి ఆర్‌జీకే కాలనీ, మధురవాడ, స్వతంత్రనగర్‌లో నిర్వహించారు. ముందుగా ఆయన సంక్షేమ పథకాల ఫ్లెక్సీలు, వైఎస్సార్ సీపీ పతాకం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు, ఇంటి వద్దకే సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా సేవలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌నే ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పోతిన సురేష్, సచివాలయ కన్వీనర్లు జేఎస్ రెడ్డి, రుషికేశ్వరరావు, టి.ప్రసాదరావు, నాయకులు ఎన్.బాబ్జి, ముగడ రమణ, కర్లేపల్లి శంకరరావు, సుబ్బరాజు, కాకి నాగేశ్వరరావు, సుజాత, రమణమ్మ పాల్గొన్నారు.

- 7వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ కుడితి రామారావు, సచివాలయ కన్వీనర్లు తమ్మినేని వరలక్ష్మి, పసుపులేటి గోపి, వాసు, నాయకులు బంగారు ప్రకాశ్, చేకూరి రజని, పెంద్ర అప్పన్న, బెల్లాపు పాపారావు, నాగమ్మ, డాక్టర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.
- జీవీఎంసీ 6వ వార్డు పీఎం పాలెం ఎన్టీఆర్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి బొట్ట అప్పలరాజు, జేసీఎస్ ఇన్‌చార్జి డాక్టర్ గాదే రోశిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు ఎస్‌కే హుస్సేన్, జి.వేణుగోపాలరెడ్డి, భ్రమరాంబ, నాయకులు పోతిన సూరిబాబు, వరలక్ష్మి పాల్గొన్నారు.

పరిహారమివ్వాలని ఆందోళన

భీమునిపట్నం: ఇటీవల తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందివ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర కోరారు. జిల్లా కిసాన్‌మోర్చ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌డీవో కార్యాలయం వద్ద బుధవారం రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. పి.వి.వి.ప్రసాదరావు, రమణ, కంటుభుక్త రామానాయుడు, ఉప్పాడ అప్పారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు స్వాధీనం



ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

తగరపువలస: భీమిలి మండల పరిధిలో ఆక్రమణకు గురైన 2.11 ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ ఆదేశాలతో ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మాధురి సమక్షంలో సంబంధిత అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. తాళ్లవలస పంచాయతీ సర్వే నంబర్ 24/6లో ఉన్న 1.16 ఎకరాలు, కాపులుప్పాడలోని సర్వే నంబర్ 1/1లో 0.69 సెంట్లు, నేరెళ్లవలస గ్రామంలో సర్వే నంబర్ 35లో 0.26 సెంట్లు ఆక్రమణకు గురైనట్లు మాధురి క్షేత్రస్థాయిలో గుర్తించారు. రూ.కోట్ల విలువైన ఈ భూములను ఆక్రమించి అనధికారంగా కోళ్ల ఫారాలు, ఇతర పాకలు నిర్మించగా వాటిని నేలమట్టం చేశారు. ఈమెకు భీమిలి రెవెన్యూ, సర్వే విభాగం అధికారులు సహకరించారు. తాళ్లవలసలో ప్రభుత్వ స్థలం ఆక్రమించిన వ్యక్తికి ఆరేడు నోటీసులు జారీ చేసినట్టు వీఆర్వో వెంకట అప్పారావు తెలిపారు.

అనంతుని హుండీల ఆదాయం రూ.2.39 లక్షలు



నగదు లెక్కిస్తున్న శ్రీహరి సేవకులు

పద్మనాభం: అనంత పద్మనాభ స్వామికి హుండీల ద్వారా రూ.2,39,412 ఆదాయం వచ్చింది. 2023 నవంబర్ 8 నుంచి డిసెంబర్ 12 వరకు హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని బుధవారం కుంతీ మాధవ స్వామి ఆలయంలో శ్రీహరి సేవకులు లెక్కించారు. దేవదాయ శాఖ పర్యవేక్షణాధికారి వసంత్‌కుమార్, ఈవో నానాజీబాబు, వైఎస్సార్ సీపీ నాయకుడు తాలాడ పద్మనాభం పాల్గొన్నారు.

ముగిసిన క్యారమ్స్ టోర్నమెంట్



విజేతలతో జోసఫ్ మేయర్ తదితరులు

కొమ్మాది: గీతం యూనివర్సిటీ వేదికగా నాలుగు రోజుల నుంచి నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్యారమ్స్ ఫెడరేషన్ 28వ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. మహిళల సింగిల్స్ ఫైనల్స్‌లో ప్రపంచ చాంపియన్ లక్ష్మీ కుమారి టైటిల్ గెల్చుకున్నారు. పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో ఎమ్‌డీ ఆరిఫ్ టైటిల్ గెలుచుకున్నారు. వీరికి అంతర్జాతీయ క్యారమ్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు జోసెఫ్ మేయర్, ఏఐసీఎఫ్ అధ్యక్షుడు రెకబుల్ హుస్సేన్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

మాలధారులకు అన్నసంతర్పణ ముగింపు



అన్నప్రసాదం స్వీకరిస్తున్న మాలధారులు

మధురవాడ: అయ్యప్పస్వామి, దుర్గా భవానీ మాలధారులకు గత నెల 3 నుంచి శ్రీ అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన అన్నసంతర్పణ ముగిసింది. సుమారు 16 ఏళ్ల నుంచి చంద్రంపాలెం జాతర గట్టు దుర్గాలమ్మ ఆలయంలో మండల కాలంపాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు చేస్తున్నారు. మాలధారులు బుధవారం ఇరుముడి కట్టుకుని శబరిమలైకి పయనమయ్యారు. ఈ సందర్భంగా గురు స్వాములు పిల్లా వెంకటరమణ(అన్నమయ్య), పిల్లా శ్రీను, పిల్లా సతీష్, నాగోతి అప్పారావు, ఈది అమర్‌నాథ్, పిల్లా సూరిపాత్రుడు, 40 రోజులు వంట చేసి సేవలు అందించిన రామారావు స్వాములను దుర్గాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, పిల్లా సూరిబాబు, పిల్లా వెంకటరమణ, పిల్లా లక్ష్మణ, పీవీజీ అప్పారావు, నాగోతి తాతారావు, పోతిన పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

పద్మనాభం: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలని ఎంఈవోలు పి.రమణ, ఎస్.డి.బాబూలాల్ సూచించారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ నెల 16వ తేదీలోగా యూ డైస్ పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల నోట్ పుస్తకాలు కరెక్షన్ చేయాలన్నారు. ఎస్ఏ - 1 పరీక్షల్లో విదార్థుల తప్పులకు కరెక్టు సమాధానాలు తెలియజేయాలన్నారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

పద్మనాభం: శిర్లపాలెం 11 కేవీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున పలు గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆపరేషన్ జోన్ - 3 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. అనంతవరం, గొల్లలపాలెం, గంధవరం, పెంట, పాత కొవ్వాడ, కొత్త కొవ్వాడ, తిమ్మాపురం, శిర్లపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

• సీఎం జగన్ ప్రజా సేవకుడు
• ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం : ప్రజల కనీస అవసరాలు తీర్చుతూ ప్రజా సేవకుడిగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వెల్లంకి పంచాయతీ బొడ్డపాలెం, గారిపేట, ఎస్సీ కాలనీలో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కాలనీ ఇళ్లు మంజూరు చేయాలంటే జన్మభూమి కమిటీ సిఫార్సు చేయాల్సి రావడంతో భారీ అవినీతి జరిగిందన్నారు. టీడీపీ పాలనలో కొత్త పింఛను కావాలంటే ఎవరైనా పింఛనుదారు మరణిస్తేనే ఇచ్చేవారని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. టీడీపీ పాలనలో ఛిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టి అందరినీ ఆదుకుంటున్నారన్నారు. వెల్లంకి పంచాయతీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు రూ.18 కోట్లు ప్రభుత్వం వ్యయం చేసిందని చెప్పారు. మరలా వైఎస్ జగన్ మోహన్ రెడ్డినే ముఖ్యమంత్రిని చేసుకుంటే పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, నాయకులు పిన్నింటి వెంకటరమణ, కాకర వెంకటరమణ, చెన్నా సత్యం, పడాల రాము, కంఠిమహంతి చంద్రమౌళి, తోనంగి అప్పారావు రెడ్డి, బొట్టా రామకృష్ణ, సాడి బుల్లిరెడ్డి, గారి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.